The First Telugu Bi weekly in Andhra Desa. The only Telugu Newspaper for H E H The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

103359

సం॥ చందా రూ ౬-౦-౦ అర్థ ,, ,, ౩-౧౨-౦ విడి ప్రతిక ౦-౧-౪	హైదరాబాదు, (దక్కన్.) **GOLKONDA PATRIKA** HYDERABAD, (Dn.) WEDNESDAY 14-12-32	ఒకవారము గురువాతో ౧౧ ప్రాత. ప్రతికలోరినచోట ౧౯ వెలకు పరిమితి లేదు.	

సంపుటము ౬ } శా.శ. ౧౮౫౪ అంగీరస సం॥ మార్గశిర బ॥౧ బుధవారము ౧౧-౩-౧౩౪౨ ఫ॥ { సంచిక ౬౧

విశ్వవిద్యాపీఠములకార్యము యువకుల ధర్మము

సర్. యస్. రాధాకృష్ణునిగారి

కాన్వొకేషను ప్రసంగము

నాగపూరు విశ్వవిద్యాలయపు పట్టభద్రుల యెదుట సర్. యస్. రాధాకృష్ణను గారొసంగిన యుపన్యాసము నందలి భాగములీ క్రింద ప్రదర్శితములై యున్నవి.

కళాశాలలయందు చదువును ముగించి బిరుదములను పొంది వేలు వేలు వృత్తుల నవలంబింప బోవు యీ యువకుల యెదుట ప్రయోజన రహితమగు ధర్మబోధ చేయుట నాకు నుస్సాధ్యము. అయినను యిట్టి సమయమందు మీబోటివిద్యా సంపన్నుల యెదుట మన వర్తమాన యుగమందలి ముఖ్యవిషయములనుగూర్చి మీతో భాషించుట నాకవకాశము లభించుటయే మహాభాగ్యమని యెంచి మీయాహ్వానమును స్వీకరించి మీ(వెంల నుపన్యసింప దలచితిని.

ఒక రాజ్యము శాశ్వతముగా నుండుటను అచటియు వకులకు రాజ్యపాలనా పద్ధతియొక్క సారమును బోధింపవలెనని అరిస్టాటిలు చెప్పియున్నాడు. తఱుమగా రాజ్యమునకు కలుగుమార్పులకును విద్యకు కలుగు మార్పులకును అన్యోన్య హిత సంబంధమున్నది. కొలది సంవత్సరములనుండి యూరోపా దేశములయందును ఆసియా దేశముల యందును జయము గాంచిన యభిప్రాయములు విద్యాస్థానములలో జేరినాటుకొనుచున్నవి. ఈ దినములలో జనులమనస్సులయందును ప్రకృతులయందును ఏదోయొక గొప్పమార్పు జరుగుచున్నది. క్రొత్తకోరికలు మొలక లెత్తుచున్నవి; క్రొత్తధైర్యము కలుగుచున్నది. సామాన్యునికికూడ తనభాగ్యమును నిర్ణయించుకొను హక్కు కలదని ఒకక్రొత్తవిధమున నొక్కి చెప్పుచున్నారు. ఇట్లు మనదేశమందు క్రొత్తమార్పులను చేయుచున్న యీనూతన తేజస్సు మనజీవితము నింకను పూర్తిగా యాకారించలేదు. మనవిద్యాస్థానములలో దీనికింకను జయము కలుగకున్నది. విశ్వకళాపరిషత్తులు మానవునికి నూతనజీవమునుపోయు సాధనములుగ నుండవలయునన్న స్మృతులు నవతరించుచున్నను మానవులలోగల గొప్ప భేదములను రూపుమాపుట, కవితో స్పర్ధ తర్వాతిరాదగిన యాచారములకు యువకులను తగినంతగ జేయవలెను; మానవుని సకల వ్యవహారములయందును మానవుల యైకమత్యభావమును వృద్ధినొందించుటకును శాస్త్రజ్ఞానము నుపయోగించుటయే యీనూతన తేజస్సుయొక్క పనియని నాదృష్టికి దోచుచున్నది.

ఈసంకల్పమీ దేశమందు నెటుసాధింపవలయునో, అందున మార్గమేదియో యీవిశ్వకళాపరిషత్తువారు గ్రహించిన టుల అనుభవమునే నుపయోగించునట్టి విద్యలయందును కళలయందును వారెక్కువగా జూపునాదరమే విశదముచేయుచున్నది. లక్ష్మీనారాయణగారి దానము తోడసాయనశాస్త్రమును కళలనుపయుక్తమగునటుల బోధించుటకుజేసిన యేర్పాటు యీవిద్యాపీఠముయొక్క యభివృద్ధిలో నొకప్రసిద్ధమగు గొప్పవిషయము.

కళలను బోధించుట కేర్పాటులను గావించుటచే విశ్వవిద్యాపీఠములు తమసరియగు పరమావధికి దూరముకాజాలవు. మొదటినుండియు మనవిశ్వవిద్యాపీఠముల విధానములు రాజోద్యోగములయొక్కయు, నానావృత్తులయొక్కయు అవసరములనుబట్టి యేర్పడినవి. అనగా ఎల్లప్పుడును జీవనోపాయమేమన దృష్టియందుండినది. ఫ్రాన్సు, జర్మని, బెల్జియము, డెన్మార్కు మొదలగు అనేకయూరోపీయ దేశములలో చాల భాగమునకు జీవనోపాయములను నేర్పుచున్నారు. మనదేశములో కృషియందును ముడివస్తువులనుండి ఇతరములగు ఉపయోగకరమైన వస్తువులను తయారు చేయుటయందును శాస్త్రజ్ఞానము నుపయోగించుటలేదు. మనదేశములో శక్తిగల వారికి ఉద్యోగములు దొరకకపోవుటకిది యొకముఖ్యకారణము. మొన్న మొన్న ఈరాజధానియందలి ఆదాయపుపన్నుకు సంబంధించిన శాఖలో గల నంటి ఉద్యోగుల స్థానములు ఖాళీయయ్యెను. వాటికై ఆరువేలమందికి దరఖాస్తులపంపియుండిరి. దీనిబట్టి మనదేశమందు ఎంతమంది యుద్యోగములులేక చిక్కుపడుచున్నారో స్పష్టముగా తెలియును. విశ్వవిద్యాపీఠములు మనదేశమందు విద్య నేర్పుటకు వశము చేసికొన్న మొదటిదినములలో బి. ఏ. బిరుదధారులన్న గౌరవముగల గొప్ప కుటుంబములవారుగా పరిగణితులగుచుండువారు. రాజోద్యోగములు ముందుగా వారికిచొరకుచుండెడివి. విశ్వవిద్యాపీఠ బిరుదధారులవృద్ధియందిప్పటికిని ఇదియున్నది. బి. ఏ. బిరుదమును గ్రహించినవెంటనే అతడు రాజోద్యోగమునో పొందితపదవినో యాశించుచున్నాడు. న్యాయశాస్త్రము, సాహిత్యము, అర్థశాస్త్రము, తత్త్వశాస్త్రము మొదలగునట్టి విద్యల కుపహాజనుగ అవస్థలగు వారున్నవి వాటిని నేర్పు కొన్నింటికి ఏర్పాటున్నాను. అందువలన జనులందరి జీవనములకు సుఖములను ప్రసాదింపగల శక్తి యంత్రము అన్వేషణ చేయవలెనంది అవలంబించియుండు కృత్తులకై పెదపలాడుట్లలో ఉద్ధారమగుచున్నవి. ఇట్లు విశ్వవిద్యాపీఠములిపుడుండు శాఖోద్యోగములలో చేరలేని వారినితయారు చేయుచున్నవి. ఉద్యోగములు విఫలములై కాగానే వీరు రాజ్యముననున్న ఉపద్రవములకు మార్గములు త్రొక్కుదురు. జీవితమునకవసరమగు శాస్త్రములయందెక్కువ యాదరము మన విశ్వవిద్యాపీఠములు జూపుటయందును కొంతవరకు కారణము గానున్నది. రసాయనశాస్త్రము భౌతికశాస్త్రము, ఖనిజశాస్త్రము, వృక్షశాస్త్రము, వీటివంటి ప్రకృతిశాస్త్రములు, యంత్రశాస్త్రము, వైద్యము, కృషిశాస్త్రము నుకు సరిగా నభ్యసించుట మన దేశాభ్యుదయమున కెంతయో ముఖ్యమగు అవసరము.

అట్లనుటచే శిల్పాది సంబంధమగు విద్యలవలన దొరకు ఉద్యోగములయభావము నశించునని కాదు. విదేశములలో విశ్వవిద్యాపీఠము లేర్పరచిన ప్రకారము శిల్పాదిశాస్త్రములను చక్కగా నేర్చినవారందరు తమకు తగిన పని సంపాదించుకొనలేక బాధపడుచున్నారు. మనదేశమున గొప్పగొప్ప వ్యవహారములుగల పరిశ్రమలు చాల తక్కువ. ఇందులో వీటికి సంబంధించిన శాస్త్రములను చదివినవారికెంతో మందికిపని లభింపదు. అట్లైనను ఈదేశమందలి వృత్తుల పరిస్థితులిట్లు మారుచున్న సమయమున ప్రకృతి శాస్త్రములను శిల్పాదివిద్యలను నేర్పించుటకు మారుగ వాటిని నేర్పు ఏర్పాటుల నభివృద్ధి జేయుటను మనము యత్నింపవలెను.

ఇంతయేల? సరియగు కళాజ్ఞానమున్నచో, వాణిజ్యము పరిశ్రమలు ఎంతహీన స్థితియందున్నను వాటిలో పనిదొరకుటకు, రాజోద్యోగములు ఉపాధ్యాయ వృత్తి మొదలగు వానివంటివృత్తులలో కన్న ఎక్కువ అవకాశములుండును. నవీనయుగమున ప్రభుత్వమువారిపై ప్రజాభిప్రాయ మెక్కువయగు కొలది ప్రభుత్వమువారు రాజ్యమందలి పరిశ్రమలనే ఎక్కువ జేయుపద్ధతి నవలంబింప గలరని నేను నిస్సందేహముగ జెప్పగలను. భారతదేశమునందు నూటికి డెబ్బదిమూడు మందికృషిపైనను దానికి సంబంధించిన వృత్తులపైనను ఆధారపడియున్నారను విషయము ముఖ్యముగా విచారింప దగినది. ఇతరదేశములలో నన్నచో ఈ క్రింది విధముగ నున్నారు:—

వెయ్యింటికి

యునైటెడు రాజ్యము	— ౧౦౦ మంది
అమెరికా	— ౨౨౦ ,,
జర్మని	— ౩౦౫ ,,
ఫ్రాన్సు	— ౩౬౩ ,,
కెనడా	— ౩౪౦ ,,

ఇండియాలో పరిశ్రమల విషయమట్లుగాక వేయింటికి ౧౧౨ మంది మాత్రము వాటివలన జీవించుచున్నారు. ఇతర దేశములలో పరిశ్రమలవలన జీవించువారు యీక్రింది విధమున నున్నారు:—

వేయింటికి

యునైటెడు రాజ్యము	— ౩౯౭
అమెరికా	— ౨౯౩
జర్మని	— ౩౬౧
ఫ్రాన్సు	— ౩౧౨
కెనడా	— ౨౮౯

శాస్త్రబోధ మాత్రమేమన కెక్కువ యుపయోగింపజాలదు. శాస్త్రిములు నేర్పిన వస్తూత్పాదనవృద్ధిజ్ఞానమును మనముసరిగా ఉపయోగింపక పోవుటవలననే మననాగరికత అపాయకరముగు స్థితికివచ్చెను. శాస్త్రజ్ఞానమునువినాశకరములగు పనులకు నుపయోగము చేయుచున్నాము. ఇంతకంటె మేకనబడుట లేదు. శక్తినిచ్చు సాధనముల నుపయోగించుటకు ౧౯౧౪ వ సంవత్సరము నాటికంటె యిప్పుడెక్కువ యవకాశములున్నవి. మనుష్యుని హృదయము మారకున్నచో ౧౯౧౪ వ సంవత్సరపు మహోపద్రవమే నాకరికత నంతమొందించవచ్చునను భయము కలుగుచున్నది. శాస్త్రజ్ఞానము మనకిచ్చుశక్తుల సంఖ్యకంటె ఇచ్చినశక్తుల నుపయోగించువిధము భవిష్యత్తునకు ఎక్కువ ముఖ్యము. వస్తువులను తయారుచేయు శక్తి ఎక్కువగుచుండ ఒకదిక్కున పనిలేమియు హీనతయును వృద్ధిజెందుట చూడగా ఆ నేసులను చేయపనులతో జీవించువారు చేయుయంత్రదూషణము అహేతుకము కాదనితోచుచున్నది అయినను యీనూతనయంత్రముల తప్పేమియులేదు. తప్పంతయు వాటినుపయోగించిన మనుష్యునిదే. మానవులనెమక్కువని వాటికి తగినట్లు నడచుటకు సిద్ధపరచుటకును సరియైన పరిశీలనము చేయుటకును, స్వతంత్రాలోచనకును బుద్ధిబలమునకును శాస్త్రజ్ఞానము ముఖ్యసహాయమే అయినను అదిమాత్రము చాలదు. మనయూహాశక్తి ఎక్కువ కావలెను. ఇంతవరకు కవులును తత్వవేత్తలును మాత్రమేకనుగొనగల్గిన న్యాయపాలనమును రామరాజ్యమను మహాభావమునకు పొడగట్టుట కలయును మతమునందుగాని సాంఘికనిర్మాణమునందుగాని ఆయూహమాత్రమే మనలను సామాన్యమగు తలపులనుండి చర్యలనుండి వేఱుజేసి ఔన్నత్యమును మనకిచ్చును. ఆత్మశక్తులయందు విశ్వాసమును కలుగజేయుట కుతోడ్పడువారు రసాయనాది శాస్త్రిములయందును శిల్పాదిపరిశ్రమలయందును నాయకులగు వారెంత నిర్మాణముచేయుదురో అంతనిర్మాణము చేయగలరు. మనకు జీవితమునందు నూతన పద్ధతి తెలిపి వట్టిశాస్త్రజ్ఞాన మాత్రముచే కలుగు అజ్ఞానమును పశుత్వమును పోగొట్టుకొనుటకు సహాయపడి జీవముయొక్క అత్యుత్తమశక్తులను కనుగొనునట్లు చేయువారు కూడమన కుపయోగించువారే. ఆత్మసంబంధమగు విషయములందు మతము తత్వజ్ఞానము, సాహిత్యము ఎక్కువతోడ్పడును.

ప్రభుత్వమును విచారించుట కధికారము అనేకులకు వ్యాపించి వారిసాంఘికస్థానము దీనశక్తి వృద్ధిజెందుట కవకాశములుకల్గినతర్వాత ఊహలు మిక్కుటములగును. వాటికవ్వడు హద్దులేకపోవును. మనము స్త్రీలకును నిమ్న వర్గములవారికిని యిప్పుడుండుకష్టములను మాటలలోమాత్రము తొలగించినను వారియనస్వాతంత్ర్యమునకుగలసిన పరిస్థితులు వారియందు కొటులలో లేనంతవరకు వారునిజముగా విముక్తులుకాజాలరు. రాజ్యపాలనపద్ధతియందుమాత్రము మార్పులుచేయుట ఎంత వ్యర్థమో నేనొకయుదాహరణమునిచ్చి తెలిపెదను. „యునైటెడుస్టేట్సుయొక్క పౌరులందు నియోగాధికారమును జాతి,వర్ణ కారణములచేగాని పూర్వమనుభవించిన బానిసత్వ మునకుగాని యునైటెడుస్టేట్సుగాని దానిలోచేరిన రాష్ట్రములుగాని నిరాకరించుటయు తగ్గించుటయు తగదు” అను వాక్యము ౧౮౭౦ లో శాసనములో చేర్చబడినను ౧౫ వ సవరణగా చేర్చబడియున్నది. అమెరికాలోని నీగ్రోవారి సంపూర్ణనియోగాధికారము నింతకన్నజాగ్రత్తగా సంరక్షించువిధానమునూహింపసాధ్యముగాదు. అయినను చట్టమునందు ముఖ్యమగు ఈమాటలమాత్రము అనుభవమందు సాగుటలేదని మనకు తెలియును. అందరికిని రాజకీయమైన సమత్వము కలదని ప్రకటించుటయు రాజ్యపాలనపద్ధతియందు అమలుకేర్పాటుగావించుటయు చాలవు. నియోజకాధికారమును ప్రసాదించిన తరువాత ఆత్మాభివృద్ధి కవకాశములనొసంగినగాని రాజకీయసమత్వము నిలువదు. క్రొత్తయాత్మశక్తులను పొందుడని యు, క్రొత్త యభివృద్ధిమార్గములను త్రొక్కుడనియు, జాతీయ పునర్నిర్మాణాభివృద్ధులకు క్రొత్తత్రోవలవెదకుడనియు గాంధిమహాత్ముడు ఎలుగెత్తి చాటుచున్నాడు. వివిధసంఘములకైకమత్యములేక అందరికొరకు స్వాతంత్ర్యము నామమాత్రములు గనుక హృదయశుద్ధియే ముఖ్యమని బోధించి మహాత్ముడు సంఘముయొక్క మూలమునే కదలించినాడు. మహాత్ముడు అస్పృశ్యతను నిర్మూలింపుడని కోరినందున ఎంతమంది ప్రతికూలతనువహించుచున్నారో మనకు తెలియును. మనలో అనేకులు యింకను సంప్రదాయమునకు దాసులై యున్నారు. క్రొత్తదియన్న వారికి భయమును కలిగించుచున్నది. మనమనుభవించుచుకష్టములలో అనేకములకు పురుషులయొక్కయు స్త్రీలయొక్కయు సందేహములేనివమ్మకములే కారణములు. మన విశ్వవిద్యాలయ విద్యార్థులనుగూడ క్రొత్తదియన్న నొకవిధమగు భయము బాధించుచున్నది. అలవాటును గౌరవించుట మన అవివేకమును అజ్ఞానమును కాపాడుకొనుటకు మనచే సాధనములుగా నుపయోగింపబడుచున్నవి. మూఢవిశ్వాసముగల వారిని మనము నిందింపజాలము. ఈ మూఢవిశ్వాసములకు మానసిక నైతిక హేతువులను మనము తీసివేయవలెను.

ఐహికత్వము ఎక్కువగుటకు మతము అడ్డముతగులుటయే కారణము. మతమునకుకలుగు మరణములకు ఆదియే కారణము. తత్వవిచారమునకదియొప్పదు. మార్పు వది మొండిగానిరసించును అందువలన ఎటుజూచినను దానినవమానించువారే. ఆది భారతీయులమతమునకు విశేషగుణముకాదు. ఓల్డుటెస్టమెంటునాటికే దేవిడు ఇశ్రేలును గణించి గొప్పపాపము గావించితినని తలంచెను. అయినను యీనాటి యాతనమతసులు అతని భయమెంతనిర్హేతుకమో ఎఱుగుదురు. కొన్నిపలకు స్త్రీతన్పించెడుమందులను వాడుటభగవదాజ్ఞకు విరుద్ధమని గతశతాబ్దివారు దూషించిరి. అవాదములనే యీనాడునూతనములగు సంఘారోగ్యపద్ధతులను ఖండించుటకు వాడుచున్నారు. ఈమధ్య ఇటలీలో అనేకులప్రాణముల నెగరదీసిన భూకంపమును భగవంతుడచటి స్త్రీల సిగ్గుమాలినవేషమునుజూచి గినిసి కలిగించెనని నేపిల్సులోని అర్చిబిషపు ఘోషించినటులకొన్ని పత్రికలు దెలిపెను. భగవంతుడు ఫాసిస్టుప్రభుత్వమునకు తోడ్పడి స్త్రీల వేషమునకు కఠినమగు ...... ప్రాగా ఆంతచక్కగా ఎట్లుదెలిపెనో బోధపడుటలేదు. అస్పృశ్యతను నిర్మూలించుటకు ప్రతిఘటించుట ఇంతకన్న అనుపపన్నము. అటువంటివిషయములలో యీనాడు మనలను ఎక్కువగా బాధించుమతవిశ్వాసములు త్వరలో నశించునవి.

నాయకత్వమును తమకే యొసంగవలెనని కోరక నిజముచెప్పి మన సమస్యలను, పరిష్కారమునకు దెచ్చునట్టి నేతలు మనకిపుడు గావలయును ప్రజలకు విద్యలేకపోయిన వారు అధికార పదవులకు వాగ్వాద నిపుణులనో ధనవంతులనో ఎన్నుకొనుట తటస్థించును. నియోజకులకు వివేకము సామర్థ్యము పరోపకారబుద్ధి స్వాతంత్ర్యాభిలాషయుండినన్ గాని పైజెప్పిన చిక్కునుండి తప్పించుకొనుట కష్టము

విశ్వవిద్యాలయములు నిగ్రహీత ధైర్యులను మనకు ప్రసాదింప గలవు. వారు ప్రజాభిప్రాయమును జెప్పుట మాత్రముగాక దానిని నియమబద్ధమును జేయగల నేతలుగాగూడ నుండవలెను. ఈకాలము చాలాకష్టకాలము, ఇప్పుడు సుఖమునుకోరి నిరుపద్రవములగు వృత్తులను వెదకుచున్నందువలన లాభములేదు. వాటినికోరుచో అశాభంగమును జెందవలసివచ్చును. పూర్వసంప్రదాయముల హద్దులనుదాటి చేయదగిన దానినంతయు చేయుటకు సిద్ధముగా నుండవలెను. యౌవనము స్థానువుగాక సజీవముగుచో మనకర్మల యందుకంటే యనిమువ అది సాహసముగలిగి యుండును. కావున యువకులారా మీ యువకత్వమును సాహసమును సంరక్షించుకొనుడు. ఇదియే నాయుపదేశము. సంఘమునందు శాంతిని అభివృద్ధి కల్గించుదానికి నూతనోత్తేజమును మీరు సంపాదింపనవలెను. ఇంకను వలసిన పరికరముల నన్నింటిని జేర్చుకొనుడు. ఈప్రపంచమునకు ప్రారంభమునందలో నున్నపుడే ఋగ్వేదము సంఘమునకు ఐకమత్యముయొక్కయు స్వార్థత్యాగపరతయొక్కయు యావశ్యకతను బోధించినది.

„కలసిమెలసి తిరుగుడీ, కూడబలుకుచుండుడీ. మీయిచ్ఛలు లొకట్టైయుండవలెను మనసుకలిసి సంఘమెల్ల సుఖమునందు.”

—

శ్రీశైల జీర్ణోద్ధారనిధి

బహుమతులు పంచిపెట్టబడును

ఒక రూపాయ మాత్రమే! చందా ధనము ఒక రూపాయమాత్రమే!!!

౨,౦౦,౦౦౦ చందాదారులు చేరిన తోడనే ప్రతి చందాదారునకు

ఛాయాపట సహిత శ్రీశైలచరిత్రము బహుమానము

రు. ౮౦,౦౦౦ లమొత్తమునకు బహుమానము లొసగబడును

బహుమానముల వివరము

౧. వ బహుమానము	రు. ౨౫,౦౦౦	రు. ౧౦౦౦	బహుమానము	౩
౨. వ ,,	,, ౨౦,౦౦౦	,, ౫౦౦	,,	౪
౩. వ ,,	,, ౧౦,౦౦౦	,, ౨౫౦	,,	౬
౪. వ ,,	, ౦౦౦	,, ౨౦౦	,,	౧౬
౫. వ	౦౦౦	, ౧౦౦	,,	౧౬
		,, ౫౦	,,	౩౨
		,, ౨౫	,,	౧౪౪

చేరిన మొత్తము ననుసరించి బహుమతుల మొత్తములుసంఖ్యలు హెచ్చు తగ్గులు చేయబడును. టికెట్లు గ్రూపులుగా నమ్మబడును. ప్రతి గ్రూపులోను ఎ. బి. సి. డి. యి. అను గుర్తులుగల ఒంటి టికెట్లు ౫ వుండును. ఒక రూపాయ విలుగల ఒంటి టికెటునకు ఛాయాపట సహిత శ్రీశైల చరిత్రాంశము ఇయ్యబడును. ప్రతి గ్రూపులో ౫ ఒంటి టికెట్లున్నందున గ్రూపు టికెటుకు రాబడు బహుమానము ౫ ఒంటి టికెట్లకు పంచిపెట్టబడును.

రాబడు నిలువ మొత్తమును శ్రీశైలము, హాటకేశ్వరము, శిఖరేశ్వరము వగైరాలయందు గోపుర మంటపముల జీర్ణోద్ధారమునకును, నీటి సౌకర్యములకును, మార్గముల అభివృద్ధికిని, వాహనములు చేయించుటకును ఉపయోగింపబడును. టికెట్లు కలయువారు క్రింది చిరునామాలకు వ్రాయుడు

గోలకొండ పత్రికాలయము,
హైదరాబాదు దక్కన్.

లేక పాణ్యం రామయ్య వకీలు,
అధ్యక్షుడు శ్రీశైల పరిపాలన సంఘము,
కోవెలకుంట్ల, కర్నూలుజిల్లా.

గురువయ్యూరు దేవాలయ ప్రవేశ సమస్య

ప్రజాభిప్రాయమును గ్రహించుట కేర్పాటులు

గాంధిమహాత్ముని యాజ్ఞననుసరించి కీ. శే. చిత్తరంజన దాసుగారి సోదరియగు ఊర్మిళాదేవియు, శ్రీమతి కస్తూరిబాయియు గురువయ్యూరు దేవాలయ ప్రవేశమును హరిజనులకు సవర్ణులు ప్రసాదించునటుల ప్రచారము సల్పుటకై నవంబరు ౨౯ వ తేదినాడు కాలికట్టువచ్చిరి. వీరికి స్టేషనువద్ద సి. రాజగోపాలాచారిగారు సదాశివరావుగారు కే. మాధవన్ నాయరుగార్లు స్వాగతమొసంగిరి.

అస్పృశ్యతా నిర్మూలనసంఘ కార్యనిర్వాహకులు ఆనాడుదయముకూడి కార్యమును నిర్ణయించిరి. పొన్నాని తాలూకాలో ప్రజాభిప్రాయ గ్రహణార్థము ప్రచారముచేయుటకు కే. మాధవన్‌నాయరుగారిని డైరెక్టరుగా నియమించి. మాధవన్‌గారును, గోపాల మేనన్‌గారును ప్రజాభిప్రాయమును గ్రహించుటకు పాటుపడెదరు. ఈ కార్యము డిసెంబరు ౨౭ వ తేదిలోగా ముగియగలదు.

పొన్నాని తాలూకాను ౫ భాగములుజేసిరి. ప్రతిభాగమునకు ఒక మేనేజరు, అసిస్టెంటు నియమింపబడుదురు తాలూకా కార్యనిర్వహణమంతయు సంఘము యొక్క సహాయకార్యదర్శులు విమర్శింతురు. ప్రతిభాగమును మరల చిన్నచిన్న భాగములనుగా చీల్చి కార్యము త్వరలో తయారగునటుల యేర్పాటు చేయబడును. ఈకార్యమునకు ౨౫౦ మంది ప్రచారకు లవసరము.

సంతకములను మూడుపుస్తకములలో గ్రహింతురు. ఒకపుస్తకమునందు సవర్ణులపేర్లను మాత్రము, రెండవ పుస్తకమునందు యుక్తవయస్కులగు తదితరుల పేర్లను, మూడవపుస్తకమునందు స్త్రీలపేర్లను తీసికొందురు.

ఈ యేర్పాటువలన తాలూకాలోని సవర్ణకులములసంఖ్య, దేవాలయ ప్రవేశానుకూల ప్రతికూల తటస్థులసంఖ్యలు తేలగలవు. వోటునిచ్చువారిక్రింది తీర్మానమున కనుకూలముగనో ప్రతికూలముగనో తమ యభిప్రాయమును దెలుపవలయును.

పరిశుభ్రముగా సన్నట్టియు, యిదివరలో దేవాలయములోనికి నిషేధింపబడినట్టియు, హిందువుల కన్నివర్ణములవారికిని గురువయ్యూరు దేవాలయములోనికి ప్రవేశమిచ్చుటకు నేను సమ్మతించుచున్నాను. వీరు దేవాలయములోని భక్తుల విధానముల ననుసరించి ప్రవర్తింపవలెను.

ఈ కార్యమునకు తోడ్పడుటకు శ్రీమతి యూర్మిళాదేవి, కస్తూరీబాయిగార్లు; సి. రాజగోపాలాచారి, సదాశివరావు, మన్నాథపద్మనాభపిళ్లై, కే. మాధవన్‌నాయరు, యు. గోపాల మేనన్‌గార్లును, శ్రీమతి కార్తియాయనమ్మగారును కేరళమందంతటను ఉపన్యాసము లిచ్చెదరు. ఈ ప్రచారము గురువయ్యూరునందు డిసెంబరు ౩ వ తేదినుండి ప్రారంభమగును.

అస్పృశ్యతానివారణప్రచారము

హరిజను దేవాలయములు మొదలగు బహిరంగస్థలములలోకి రానీయవలెనసెడి యొక ప్రకటనకు తమ యనుమతి దెల్పుచు ౧౯౩౨ అక్టోబరు నెలలలో కొందరు మద్రాసునాయకులు సంతకములను చేసియుండిరి. ఇపుడు మరల ఆ ప్రకటనపై మరి ౧౨౭ మంది సంతకములను చేసినారు. అందు ఆరుమంది దేవళముల ట్రస్టీలుగలరు.

జబల్పూరునందు డిసెంబరు ౧ వ తేదినాడు సుప్రసిద్ధ పౌరులు యొకహాలులో సమావేశమై ఠాకరుగారి సలహా ననుసరించి రాజేంద్రసింగుగారి యధ్యక్షతను వేరొక రాష్ట్రీయమగు అస్పృశ్యతా నిర్మూలన సంఘము నేర్పాటుజేసిరి.

కోయంబత్తూరులో నవంబరు ౩౦వ తేదినాడు జిల్లా అస్పృశ్యతాసంఘము రావుబహదూరు టి. ఏ. రామలింగశెట్టిగారి అధ్యక్షతను సమావేశమైరి. జిల్లాలో ప్రచారమునకు టి. యం. రాజం అయ్యరుగారిని జీతమువీూద కార్యదర్శిగా నియమించుటకును ఉద్యోగులఖర్చుకు నెలంకి రు౧౦౦ లును హరిజనోద్ధరణమునకు నెల ౧కి రు ౩౦౦ లను ఖర్చుపెట్టుటకును ఏర్పాటుచేసి అందుకు రాష్ట్రీయ సంఘమువారి యనుమతినికోరిరి.

తిరుమునాపల్లి అస్పృశ్యతా నిర్మూలన సంఘముననుసరించి మధురజిల్లా సంఘము నేర్పాటుచేసిరి. దాని కార్యనిర్వాహక సభ్యులుకూడ ఎన్నుకొనబడిరి వీరందరు డిసెంబరు ౭ వ తేది సమావేశమై కార్యక్రమమును నిర్ణయించిరి.

డిసంబరు ౩ వ తేదినాడు సర్వెంట్సాఫిండియా సంఘపు భవనమున బిర్లాగారి యధ్యక్షతేమున సభజరిగెను. బొంబాయి, ఆంధ్రరాష్ట్రములు, మధ్యరాష్ట్రములు, సంయుక్తరాష్ట్రములు, సింధురాష్ట్రము, మహారాష్ట్రముల తరఫున నాయకులువచ్చిరి. అందరును ౨౫ మంది యుండిరి, దేవాలయ ప్రవేశమును గూర్చిచర్చజరిగెను. ఉత్తర హిందూస్థానములో నీవిషయమున నిరోధము నామమాత్రముగా నున్నది గనుక దక్షిణ హిందూస్థానమందెక్కువ ప్రచారము అవసరమని తీర్మానించిరి.

స్వరాజ్యాందోళన పరిస్థితులు

నవంబరు ౨౮ వ తేదినాడు కలకత్తాలో క్లయివు వీధిలో ఊరేగింపు జరిపినందుకు ౧౦ మంగ వాలంటీర్లకును ౬ మంది ఆడవాలంటీర్లకును కఠినశిక్ష విధింపబడెను. శివపూరు రాజకీయ మహాసభ జరుప యత్నించినందులకు ఆహ్వాన సంఘాధ్యక్షుడును, సభాధ్యక్షులును మరి ౨౫ మంది యు అరెస్టుచేయబడిరి.

బహేరాంపుర సత్యాగ్రహాశ్రమమును పోలీసువారు సోదాచేసి శ్రీమతి సుశీలాముఖర్జీగారిని ఇంకను ౫ గురిని అనువాలంటీర్లను అరెస్టు చేసిరి.

లాహోరులో అమీరాలీ భవనముందు పికెటింగు చేసినందుకు ౬ గురు ఎల్లచొక్కాలవారు అరెస్టుచేయబడిరి. జమయతుల్ ఉలేమా ఇస్లాము సంఘపు పంజాబుశాఖకు ఇదివరకు కర్యదర్శిగా నుండిన మౌలానా అబ్దుల్ కరీముగారుకూడ అరెస్టుచేయబడిరి.

నవంబరు ౨౮ వ తేదినాడు కలకత్తాలో పోలీసులు దేశబంధు గ్రామపునరుద్ధరణ కార్యాలయమును సోదాచేసి కొన్ని కాగితములను తీసికొని ఇద్దరు యువకులను అరెస్టుచేసిరి. రాజకీయసభ జరుప యత్నించిన వారిలో ముగ్గురికి సరియైన ముగ్గురికి చెరి ౩ నెలల శిక్ష విధింపబడెను.

ముజఫరు నగరులో జాతీయపతాక వందన సందర్భమున ౩ గురు వాలంటీర్లు అరెస్టుచేయబడిరి.

నేటాస్టేషను వద్దను బనత్పూరు స్టేషను వద్దను సికిందరాబాదు ఎక్స్ప్రెస్సుబండిని గొలుసులాగి నిలిపి అచట గుంపుచేరిన జనులకు కరపత్రములను పంచినందుకు కొందరు కాంగ్రెసు వాలంటీర్లు అరెస్టు చేయబడిరి. కాంగ్రెసు డిక్టేటరువని చెప్పుకొనుచుండిన మరియొక వాలంటీరున్ను మరినలుగురున్ను గంగాపూరు గ్రామములో అరెస్టుచేయబడిరి.

నవంబరు ౨౬ వ తేదినాడు కల్లికోటలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున ౧౩ మంది అరెస్టుచేయబడిరి. మరి ముగ్గురు కాంగ్రెసువారు రైల్వేస్టేషను వద్దను పోస్టాఫీసువద్దను స్వాతంత్ర్య దినోత్సవ ప్రయోజనమును గూర్చి యుపన్యసించుచుండ కొట్టి అరెస్టుచేయబడిరి. కన్ననూరులో జరుగనున్న యువజనసభకు పోవుచున్న ౪ గురు కాంగ్రెసు వాదులును, కల్లుదుకాణమువద్ద పికెటింగు చేయుచుండిన ఇద్దరు కాంగ్రెసువాదులును, రాజవీధులలో నడుచుచుండిన మరి నలుగురును ఆ నాడే అరెస్టుచేయబడిరి.

కలకత్తాలో నవంబరు ౨౮ వ తేదినాడు శరశ్చంద్రదాసు గుప్తగారు 'శాసనోల్లంఘనోద్యమముతో' సంబంధముగల వాడగుటచే అరెస్టు చేయబడిరి,

నవంబరు ౩౦ వ తేదినాడు గుంటూరులో ౬ గురి యుండ్లను వ్యాయామ సంఘాలయమును పోలీసులు సోదాచేసి ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసునకును గుంటూరు కాంగ్రెసునకును సంబంధించిన కొన్ని కాగితములను, బొంబాయి కాంగ్రెసుసంఘ ప్రకటనలను తీసికొనిపోయిరి. ఒకరిని మాత్ర మరెస్టుచేసిరి. డిసంబరు ౧ వ తేదినాడు లక్ష్మీనారాయణగారి నరెస్టుచేసిరి.

మిడ్నపూరు జిల్లాలో నందిగ్రామ పోలీసు ఠాణా చుట్టుపట్లనుండు ౯ గ్రామముల పైన రు ౨౦౦౦ లును మహేశవకం పోలీసుఠాణా చుట్టుపట్లనుండు ౪ గ్రామములపైన రు ౧౦౦౦ లును జరిమానా విధింప బడినది. ఈ గ్రామములవారు శాంతిభంగకరోద్యమములకు చేయూతనొసగుచున్నారనియు నేరస్థులను దాచుచున్నారనియు కారణము సూచింపబడినది.

బొంబాయి విడిచి యెక్కడికి పోరాదని శంకరరావు అనునతనికి బొంబాయి పోలీసుకమీషనరు ఉత్తరువుచేసి యుండెను. కాని అతడు కొద్ది దినముల క్రిందట క్విలాండేలో అరెస్టుచేయబడెను.

లాహోరులో ఒకవిద్యార్థి "విప్లవవిజయము" అను శీర్షికగల పత్రికలను పంచినందుకు ౨౦౦ రూప్యముల జరిమానాను పొందెను. దానిని చెల్లింపనిచో రెండు నెలలశిక్ష ననుభవింపవలెను

గోలకొండ పత్రిక

బుధవారము

స్వరాష్ట్ర పరిశ్రమాభివృద్ధి: ప్రదర్శనములు

ఈ కాలమున నే రాష్ట్రమందుగాని ప్రజలకు కావలసిన వస్తువులను తయారుచేయు పరిశ్రమ లభివృద్ధి నొందుటకు ప్రదర్శనములు ముఖ్యావసరములు. ఈ ప్రదర్శనములను దేశకాలములను గమనించి ప్రదర్శనీయములను చూచుటకు ఎక్కువమంది వచ్చునటుల ఏర్పరుపవలెను. గత గోదావరి పుష్కరములప్పుడు రాజమహేంద్రవరము దగ్గిర యొక పెద్ద ప్రదర్శనము జరుపబడెను. భారతదేశమునం దిపుడనేక స్థలముల లో తయారు చేయబడు వివిధవస్తువు లిందు ప్రదర్శింపబడెను. సహజముగా గోదావరీ పుష్కరములకు అనేకులు వచ్చెదరు గనుక నీ ప్రదర్శనమందు చూపిన వస్తువుల ననేకులు చూడ వీలగనైను. ఇట్లు పారిశ్రామిక ప్రదర్శనములవ నొక రాష్ట్రమునందు వస్తువులను చేయువారికిని ఆవస్తువులను కొనవారికిని సంబంధ మేర్పడుచుకొనుట యగును. భారత రాష్ట్రమం దేన్నియో వస్తువులు తయారు చేయబడు చున్నను మొన్నమొన్నటివరకు ఆ విషయ మెక్కువమందికి తెలిసియుండలేను. అనేకులు ఆవస్తువులన్నియు భారతదేశమున చేయుటలేదనియే తలచుచుండిరి. అయినను నిరుద్యస్వదేశాభిమానోద్యమఫలితముగా ప్రజలహృదయములలో తమ దేశవస్తువులనే కొనవలెనను యభిప్రాయ మేర్పడిన తర్వాత కొందరు దేశనాయకులే భారతదేశమునం దేయే వస్తువులను చేయుచున్నారో తెలుపునట్టి పుస్తకములను అచ్చువేసి పంచసాగిరి. అప్పుడే మన దేశమందు పరిశ్రమల ప్రదర్శనములు వ్యాప్తిజెందినవి. తత్ఫలితముగా ప్రదర్శనములకు పూర్వముకన్న నిపుడెక్కువమంది స్వదేశవస్తువులనే కొనుచున్నారు. ఈవిషయమును విదేశములనుండి యిచటికి దిగుమతియగు వస్తువులు తగ్గుటవలననే గ్రహింపవచ్చును.

ప్రజలహృదయములలో ఒకవస్తువుపై ననురాగముదయింపనిది ఆవస్తువున కమ్మకమెక్కువగా సంభవింపదు. ప్రజలు విశేషముగా నభిమానింపని వస్తువు నెంతకాలము నష్టముతో తయారుచేయుచుండగలరు? కావున తుదకు ప్రజాభిమానములేనిచేపరిశ్రమలు నశించును. వాణిజ్యముచేయువారు వస్తూత్పాదకులకును వారినికొను ప్రజలకును మధ్యవర్తులు. తఱచుగా వారు ప్రజలెక్కువగా కోరునవస్తువులనే ఉత్పాదకులవద్దనుండి తెప్పించి యమ్ముచుందురు ప్రజలు కోరనిదానిని తెప్పించుటకు వారుసాహసింపరు కావున ఒక వస్తువును తయారుచేసినవారు దానికై ప్రజాభిమానమును సంపాదించుటకు మొదట యత్నింపవలయును. అట్టిప్రజాభిమానమునకు సులువుగా ను ఎక్కువగాను సంపాదింపగల సాధనము పారిశ్రామిక ప్రదర్శనమువంటిది మఱియొకటిలేదు. కావుననే యిపుడు ప్రతిదేశమునందును పారిశ్రామికప్రదర్శనములు విశేషవ్యాప్తిగాంచుచున్నవి పారిశ్రామికప్రదర్శనములవంటి సాధనములందుబాటులోలేనిచే మనదేశములో అద్భుతమగు వస్తువులను తయారుచేయగలవారుండియు వారా వస్తువులను తయారుచేయు వృత్తిని మానుకొనవలసివచ్చుచున్నది. జనులేమో ఆవస్తువులను విదేశములనుండి వచ్చువానిని కొనుచున్నారు.

ఈమధ్య నవంబరు ౨౯ వ తేదినాడు మహబూబునగరమందు హిమయాత్సాగరు నగారెడ్డియందు వరలనే నొక వ్యవసాయప్రదర్శనము జరుపబడెను. మననిజామురాష్ట్రమునందు వ్యవసాయప్రదర్శనములను తఱచుగా జరుపుచుండుటచే అనేకులు వానిని చూడవచ్చునలవాటు ఏర్పడినది. దీనిని గ్రహించి మహబూబునగరుజిల్లాకు మొదటి తాలూకాదారగు రహింతుల్లా షరీఫు గారు రాష్ట్రీయవస్తువులనుగూడ వ్యవసాయప్రదర్శనమునందు ఆస్థలమునందే ప్రదర్శించుటకేర్పాటుచేసిరి. ఈప్రదర్శనమందు మహబూబునగరతాలూకాలో చేయు కంబళ్లు, ఘనపురము గద్వాలలలో చేయు సరిగెయంచు చీరెలును ప్రదర్శింపబడెను. మఱియు నందలి ఇండస్ట్రియలు స్కూలులో నేసిన గుడ్డలను, మహబూబునగరమందలి బాలికా పాఠశాలలలో తయారైన కుట్టు పనివస్తువులును ఇతరములగు చేతిపనుల వస్తువులును, నానిత్యోన్నత పాఠశాలయందు చేసిన రంగువస్తువులు ను ప్రదర్శితవస్తువుల లో మరికొన్ని రమణీయ వస్తువులు. ఈ ప్రదర్శనమును ఏర్పాటు చేసినందుకు రహింతుల్లా షరీఫు గారి రాష్ట్రాభిమాన మెంతయు ప్రశంసనీయము.

ఇటువంటి పరిశ్రమలు మన రాష్ట్రమందు ఇంకను ఎక్కువగా వ్యాప్తిగాంచవలెను. మన రాష్ట్రమందే యే మూలలలో నేయే వస్తువుల ను తయారుచేయుచున్నారో కనుగొనవలెను. ఈ వస్తువులు చక్కనివై, ప్రజాభిమానా భావముచే వాటిని తయారుచేయువారి పరిశ్రమలు వ్యర్థములగుచున్నవని తెలిసికొనినపుడు వాటికి ప్రదర్శనములతో ప్రోత్సాహమీయవలెను. మనరాష్ట్రముయొక్క భావ్యభివృద్ధి నాశించు వారందరును ఇందుకు తోడ్పడవలసియున్నది. సర్కారువారు ముఖ్యముగా మొదట దారిజూపవలసియున్నది. వారు అట్లు చేయుటకు సందేహములేదు. ఇట్లు జరిగినచో ప్రజాభిమానాభావముచే నశించుచున్న మన రాష్ట్ర పరిశ్రమలు పునర్జీవితములు కాగలవు. అందువలన నన్నియో కుటుంబములకు జీవనోపాయము లభించును.

హెచ్చరిక

బాలసరస్వతీ నిలయముయొక్క భృత్యుడగు కేశవులు అధికమైన జ్వరబాధచే పీడితుడయ్యును, నిలయమున పదికాలమున చెరచియుంచి గతశుక్రవారమునాడు స్వగ్రామమునకు బోవునపుడు జ్వరతాపముచే త్రోవలో క్రిందబడి. చందాపుస్తకము ను పోగొట్టినాడు. ఎంత వెదకినను దొరకలేదు. పుస్తకము దొరికినవారెవరైనను, కార్యదర్శికేగాని, గోలకొండ పత్రికాఫీసునకేగాని, తెచ్చియిచ్చుటకై వేడుచున్నాను

బాలసరస్వతీ నిలయము	ఇట్లు విధేయుడు,
చమన్, గౌలీగూడెము.	వెంకటేశ్వరరావు, కార్యదర్శి

శ్రీ మున్నూరుకాపుసంఘమువారు నుండి యం. వి. రత్నముగారికి కొసగిన ప్రత్యుత్తరము

తమప్రశ్నలయందు (౧) అ. ఆ. ఇ. ఈ. ఉ. గురించి తాము తెలిపినదిఆని వ్రాసియున్నారు

అ. మాప్రథమసంఘ నివేదికయందలి ౨ వ పుట ౧౦-౧౧-౧౨-౧౩ పంక్తులయందును.

ఆ. గురించి, " " " " "

ఇ గురించి ౨ పుట ౧-౨-౩-౪ పంక్తులయందును

ఈ గురించి. ౩ పుట ౨౮-౨౯ ౩౦ నరసు మా పుట ౧-౨ కాలముమాత్ర మన్ని పాఠశాలలు పఠనాలయములకు

ఉ. ప్రశ్నయందు సభ్యాలగురించి గోలకొండపత్రిక తేది ౧౯-౬-౩౮ మరియు తేది ౧౫-౭-౩౮ యందు దక్షిణ హైద్రాబాద్ మధ్యపరగణాలు నాగపురము చాందా. వర్ధా, యింగణఘాట్, బెరారు, అకోలా అమరావతి, యవతమాల్, బొంబాయి, పూనా షోలాపురము అహమదునగరము, బరోడా కరాచి పండరిపురము, బీజాపురము మొదలగుప్రదేశములయందే జాతియున్నటుల వ్రాసియున్నది చూడుడు

మున్నురుకాపు, మున్నూరుకాపు నామము లొక్కటేమను గానున్నదని మా, మున్నురుకాపునకు మున్నూరుకాపుయను ప్రతినామముగలకారణము గోలకొండపత్రికయందు తేది ౨౭-౬-౩౮ తెల్పియుంటిమి కొంగలుపడిన ఆరునెలలకు మక్కు మొలిగినను పొత్తిగా ప్రశ్నించుట నొకచిత్రమేయగును నిసంఘమునుగూడా మేమ్యుకొని జనాభాలెక్కలకు విన్నపము బంపుట యావసరమా? లేదా? యనుశంకనహాయం బేనిచర్యయగును.

ఊ గురించి ఉక్తసంఘమునందు కొన్ని కులములు అదిలాబాదు కొండఱరత్నస్వామి యారత్నయ్యాసే కొన్ని సంవత్సరములుగడచిన పిమ్మట యాపదము రత్నమను శబ్దమునుండి పుట్టినదగుట రత్నమయని యుండవలయునని వట్టి బిలువబడినమనుష్యుడుమాత్ర మతడేకదా? నటుల సంఘనామము లెందైనను సంఘములయందవిజనులు నొకరినొకరు బంధువులే గా?

తాము (మున్నురుకాపుసంఘము) యంశీర్షికవ్రాయుచు మున్నూటికుంపునిషయము మీరంగీకరింతురా? మీరొప్పుకొనియున్నారని నమ్మకమా? యనుప్రశ్నించితి (Castes and Tribes of Southern India by E. Thurston.) అనుపుస్తకముయొక్క ౧ వా ల్యూములో ౧౩౦ వ పుట ౨౯ వ పేరాయందు యిూచిన్న ప్రమాణము గలదు.

Adapapa-Female attedants on the Ladies of the Families of Zamindars, who, as they are Not allowed To Marry, Lead a Life of Prostitwtion. Their sons call them Selves Balijas.

అడపాప-జమీందార్ల స్త్రీలకడ్డ యుండుదాసీలు వివాహము చేసుకొనరు. వారివృత్తి భోగమువృత్తి అట్టి స్త్రీలయొక్క కొడుకులు బలిజలని పిలుచుకొందురు జాతి కులవతములేని ఇట్టిబలిజలకేనా? కులములేని (మున్నూటికుంపుగల్గుట యిట్టికుంపునామము నకు పైశీర్షికొనామమున కెంతమాత్రము ఉపమానము గాక అప్రమాణముగా తోచుచుండవన గ్రుడ్డియువిని నటిటియనునట్లువ్రాయుటయేనా? దేశాభివృద్ధికై మందరాజ చేసిన శ్రేయోభిలాషికత్వమా (ఆంధ్రకరదీపిక న్యాయముగా) అక్షరము నకర్థము చేయు విద్యగల్గియు అక్షరములను రూపభేదములగా పించి ప్రశ్నించుట రత్నముయనునామమును చదివియురతేమ) యని నొప్పుకొనియున్నారని నమ్మకమా? యనునట్లున్నది మా బాలబాలికల కన్నశవిద్యగరపుచుండి (మొల్లకంటివానొకవైపు జారుచుండ నుతిఒకవైపు జారుచున్నట్లు గాన్పించున్నటుల తాము కులమాపణార్యకై యుందు కనురెప్పవేయక గ్రంథములు పరిశోధించుటలో కాలమెల్ల వ్యయపరచి దేశాభివృద్ధికై మందరంజవేయువాధకలె విద్యాధూపులచే గ్రంథాలయముల కొట్టుచుందురుటన్నారు ఉత్తరపత్రికలు కావుకదా?

సోదరా? ఇంతవరకు మేలొక్కమాట తెలుపు కన్నులు మనువృత్తము...(౨౧౪) దినములకుముందే శీర్షికనాయరణము తెల్పియుంటిని పుత్రుత్వ...

...

మున్నూరుకాపుసంఘము | ఇట్లు,
గోలకొండ | ...

(ఇంతటితో నీచర్చ నిలుపబడుచున్నది. పత్రికాసంపా.)

ఆరోగ్యశిక్ష

టైఫాయిడ్ జ్వరము

[illegible] టైఫాయిడ్ [illegible]

[illegible]

ఈ జ్వరములో శరీరతాపము [illegible] 103 మొదలు 105 డిగ్రీలవరకు ఉండును. [illegible] 100,101 డిగ్రీలకు తగ్గి [illegible]

[illegible]

ప్రకార కృత్యము

ఒక పోలీసుపై తుపాకీ కాల్పు

[illegible]

గుల్బర్గా జిల్లాలో చేరిన [illegible] తాలూకాలో [illegible] తుపాకితో కాల్చి పారిపోయి [illegible]

(ఒక విలేఖరి.)

నశ్నల్ ఇన్సూరెన్సు కంపెనీ అప్పు కనదా

(ప్రజాసేవ యందలి సాహస కథనము)

కనడాలో [illegible] [illegible] ప్రారంభించినది

[illegible] లోని అభివృద్ధి	...	[illegible] అభివృద్ధి
అమలులోనుండు ఇన్సూరెన్సులు	...	[illegible]
చెల్లింపవలసిన క్రొత్త ఇన్సూరెన్సులు	...	,, [illegible]
మొత్తము ఆదాయము	...	,, [illegible]
మొత్తము వ్యయము	...	,, [illegible]
పాలసీదార్లకు [illegible] (१९३१)	...	,, [illegible]
ఈ ఇన్సూరెన్సు ప్రారంభించినది మొదలు పాలసీదార్లకు చేయుచున్న లాభములు	...	[illegible]
అధికము, సంభావ్యత, రిజర్వు	...	[illegible]
మొత్తము అప్పులు (చెల్లించిన కాపిటల్ స్టాకు కలిసి)	...	[illegible]
ఆస్తులు ([illegible] డిసెంబరు [illegible])	...	౧,౬౩,౩౨, ౨౦,[illegible]
ఫండ్సు [illegible] మొత్తముచే రక్షింపబడినవారి కంత్రా[illegible]	...	పాలసీదార్లకు [illegible]

కంపెనీకి [illegible] లక్ష్మీ [illegible]

[illegible]

అన్ని జిల్లాలలో సమర్థులగు ఏజంట్లు కావలయును

అన్ని వివరములకు:—

ఎ. కే. హారస్
[illegible]

గురువయ్యూరు దేవాలయప్రవేశ సమస్య

ప్రజాభిప్రాయప్రచారము

డిసెంబరు ౧వ తేదీనాడు శ్రీమతి యూర్మిళా దేవిగారు మాధవనాయరు గోపాలమీననుగార్లతో కలిసి కాలికట్టునుండి మోటారులో పలంఘేరికి వెళ్లి అక్కడహరిజనులను గురువయ్యూరుదేవాలయములోనికి రానిచ్చువిషయమునుగూర్చి యుపన్యసించిరి. పలంఘేరిపొన్నాని తాలూకాకు ఉత్తరమునయున్నది. కాలికట్టునుండి ౧౫౦ మైళ్లు.

డిసంబరు ౨వ తేదీనాడు కాలికట్టుకు చెందిన హైందవస్త్రీ సంఘస్థానికశాఖవారు కిస్టూరిబాయిగారికి ఊర్మిళాదేవిగారికిని సన్మానమునిచ్చిరి. ప్రత్యేకముగ నారిపురుషు అస్పృశ్యతాం మ్నూలనమునకై ముఖ్యముగా స్త్రీలు పాటుపడవలెననిరి.

డిసెంబరు ౩వ తేదీనాడు ఉదయము వారిరువురును పట్టాంబికివెళ్లిసిరి. పొన్నాణీలునందు పెద్దసభజరిగెను.

డిసెంబరు ౨వ తేదీనాడు బొంబాయిలో హారాబాగునందు సేవాసేనవారి మూజమాన్యమున ఒకబహిరంగసభజరిగెను. అనేకులు స్త్రీలు గురువయ్యూరు సమస్యాపరిష్కారమునందు తోడ్పడవలెనని ఉపన్యాసము లివ్వబడెను.

వ్యావసాయికప్రదర్శనము

సంగారెడ్డి

౨౫-౧౧-౧౯౩౩వ తేదీనాడు సంగారెడ్డిలో సర్కారువ్యావసాయకక్షేత్రముతోటలు పొలమువద్ద జరిగిన సాంవత్సరిక ప్రదర్శనము మూడవది. మేలైనకృషి వ్యవసాయపద్ధతులు, నవీనా గాములకు వివిధములగు యంత్రములను సాధనములను ఉపయోగించువిధములను చేయ్యాలా ప్రజలు ఎట్లుచేయవలెనో బోధించుటయే యీప్రదర్శనోద్దేశ్యము.

ఈప్రదర్శనమునందు భూమిని దున్నుటకును పేరుచేయుటకు పైరునెట్లు వేయవలెనో అందును సంబంధించిన శాస్త్రీయములోని ముఖ్యవిషయములు వివరింపబడెను. ఈపద్ధతులచే ఏర్పడిన హెచ్చుఫలితములనిచ్చుటకై నమూనా పొలములు మూదరికమాపబడెను. పైరులకు వేయు ఎరువులను పరీక్షించుటయు, అదునులనుబట్టి అనేకవిధములగు పైరులను ఒకభూమియందు నానినాని యాదును లలో వేసిచేసినపరీక్షయొక్క ఫలితములు తెలుపబడెను. పొలములోని చెత్తనంతయు ఎరువుగా మార్చువిధము వివరింపబడెను. పశువులదొడ్డి యెరువుతోటిగాని, ప్రత్యేకముగగాని ఉపయోగింపదగిన కృత్రిమములగు ఎరువులు ప్రజలకు చూపబడెను. మొక్కలతెగుళ్లను పోగొట్టుపద్ధతులు వివరింపబడినవి. అందుపయోగించు సాధనములు, పిచికారీ యంత్రము లను. ప్రదర్శితము లైనవి. నాగళ్లు, చదునుచేయుయంత్రములు, మట్టిగడ్డలను పొడిచేయుయంత్రములు, గింజలను చల్లు యంత్రములు యింకను యితరములగు అను కూలమైన కృషియంత్రములు, వానినుపయోగించువిధముతోగూడ ప్రదర్శింపబడినవి. మేతలో చెత్తమును తొలగించుటకు పశువులమేతను భాగించుటకు చేసిన యంత్రములను కృషీవలులు మహాశ్చర్యముతో చూచిరి. వచ్చిగడ్డిని ధాన్యస్థితిలో వేసవికాలమున కక్కలు వచ్చునట్లుంచుటకు ఉపయోగించుపద్ధతి చూపబడినది. అనేకములగు మేలైనవస్తువులుకూడ ప్రదర్శితములు. నీరుతోడుటకు ఉపయోగించు సాధనములు అనేకులనాకర్షించెను. "ఆర్కిమెడీయనుస్క్రూ" యింతకన్న బాగా పనిచేయునని తెల్పుటకై దానితో పనిచేసి నిరూపింపబడినది.

తోటలువేయుటను ప్రతిమొలకకు మధ్య ఎంతస్థలముంచవలసినది మొలకలెట్లు వేయవలసినది భూమిమీద గీతలుగీచి వాటిసహాయ్యముతో తెలుపబడెను. ఒక్కొక్కచెట్టుకు ఎంత నీరు, ఎరువు, ఖాదిపు, సున్నము, తదితరములను ఎట్లు కలుపవలెనో వివరింపబడెను. ప్రదర్శనస్థలమువద్ద నున్న కూరగాయలతోట ప్రదేశము కృషీవలులనాకర్షించెను.

వ్యవసాయశాఖోద్యోగులు ప్రదర్శనమునకు వచ్చినవారికందరికిని యక్కడితోటలు పొలము కలిపి వివిధవిషయములను బోధించిరి. వ్యవసాయ విషయముల వివరములను తెలుపు కరపత్రములను ఎక్కువగా పంచిపెట్టిరి. మెదకు, అందోలు, కన్దాపూరు, తాలూకాలనుండి ౧౫౦౦ మంది ప్రసిద్ధులగు కృషీవలులు పిలువబడిరి. సర్కారువారి ఖర్చులతో వారికి మధ్యాహ్నభోజన మీయబడెను. మొత్తముమీద ౧౫౦౦ మంది ప్రదర్శనము ను చూచుటకువచ్చిరి.

అలహాబాదు ఒడంబడిక ప్రజాభిప్రాయము

సిమ్లాటులో దివాను బహదూర్ ఎం.సి. రాజాగారి యధ్యక్షతన జరిగిన మహాసభయందు బహిరంగసభలో అలహాబాదు తీర్మానము సామోదింపబడెను.

.... ఎదురు ... నాగపూరు ... ... తేది కూడి అలహాబాదు ఒడంబడికను ... ... సభ్యులు సభచేసి తీర్మానించిరి. అలహాబాదు ఒడంబడికకరరూపమును ఖండించునట్టియు, తీర్మానములను గావించిరి.

హోరుగారికి విక్రమసింహ సవాలు

స్వాతంత్ర్య పత్రికనుండి

లండను, డిసెంబరు, ౩:—

"మేము నరిహద్దురాష్ట్రములో యున్నపుడు ... నిరపరాధులును నిరాయుధులునగు ప్రజలను పోలీసువారు నిర్దాక్షిణ్యముగా కొట్టుచుండగా మేముచూచితిమి. మేము రాజకీయపు పక్షమునకు చెందినప్రజలను కొట్టినవారు పోలీసువారుకారు. ఎట్టివారోకాదు. పోలీసువారి దుస్తులను ధరించి నిరపరాధులగు ప్రజలను కొట్టిరి" అని చెప్పిరి. ... నేను పోలీసుయిన్ స్పెక్టరు ... చెప్పుటకే ... రాజకీయము ... పంగతినిజమేనా? అనిఅడిగితిని, అది నిజముకాదని తెల్పెను.

మీరుచెప్పిన ... ముందుగా మాకు చెప్పియున్నచో మీరుచెప్పినట్లుగా పోలీసువారు ప్రజలను కొట్టకుండునట్లు మేము నిర్బంధముగా ... తెలిసికొనవలెను, అని చెప్పుట ... చెప్పి ... .

ఈ నిజమో అబద్దమో అను విషయమును హోమువారు ... ఉద్యోగులు తెలిసి సమాచారములను ... ప్రకటించవలెను. ప్రతిద్వంద్వి ఉద్యోగి ... విచారణమునుకూడ యధార్థముగ ... హోరుగారిపుడు సమ్మతించుచున్నారు. ఇంగ్లాండు యందు యింకను యితరము బాధ్యతాయుత కృత్యములు జరుగుచున్నవి. వీటినిబట్టి తెలిసికొనుటకు ఉద్యోగులు నిరాకరించినపుడు పరస్పర విశ్వాస సమాధానములు ... ... శాంతి నెలకొనుటకు ... అని విక్రమసింహ వ్రాసెను. (తీము)

సమస్తనేత్రవ్యాధులకు తృప్తికరముగ గుదుర్చు

"లోటసుహనీ"

Lotus Honey

యను నీయౌషధము ప్రకృతిరూపకమైనది ఇది తామరపుష్పములనుండి గ్రహింపబడిన తేనె శస్త్రవైద్య మవసరము లేకయే కండ్ల పొరలను కోయును చమత్కారమేమన నిర్భీతిగ నత్యంతను లభముగ దీనినుపయోగించ వచ్చును. దృష్టిదోషములేని కన్నులకుపయోగించిన రాబోవు వ్యాధుల నుండి రక్షించును. నేత్రవాయువులు, దృష్టిలోపము, రేజీకటులు, కంటిముయాలు, కంటిపువ్వులు, కంటికూనలు, దృష్టిమాంద్యము, కంటకురుపులు, శ్వేతకామిల, కృష్ణకామిల, హరిద్రాకామిల, సదానీరుకారుట, నొప్పి, కాంతిహీనములగుట, మొదలగు జాడ్యములకన్నిటికి వజ్రాయుధము.

ఇంగ్లీషు ఔషధ విక్రయశాలలన్నిటిలో లభించును. నైజాము రాజ్యవాస్తవ్యుల సౌకర్యము నకైన నీక్రింది వారల నేర్పరచి యున్నాము.

జే. ఫాస్టు అండుకంపెని. సికింద్రాబాదు
J Faust&co, Secunderabad

రాజమార్గము

• ఆరోగ్యభాగ్యఐశ్వర్యములకు •

ఆతంక నిగ్రహ మాత్రలు

దేహము, ఇనుమువలె గృఢముజేసి రక్తమును వర్ధింపజేయును. అజీర్ణమునహరించును. స్నాయువు దౌర్బల్యమును మేహవ్యాధిని తరింపజేయును.

౩౨ మాత్రలుగల డబ్బా ౧కి వెల ౧-౦-౦

ఇతర విశేషములకుగాను మాచే ఉచితముగనే పంపబడును.

కామశాస్త్రము

కొఱకు నేడే జాబువ్రాయుడు

చిరునామా —

ఆతంకనిగ్రహఫార్మసి,
26 బ్రాడ్వే మద్రాసు.

ఎంపైరు ఆఫ్ ఇండియా లైపుఅస్యూరెన్సుకంపెనీ లిమిటెడు

సం॥ ౧౮౯౭ లో స్థాపితము

౧౯౩౮, మార్చి, తే ౧ దీక ముందు శైముల పాలసీలపైన పర్చడు ఇంటరీమ్ బోనసులు ఈ క్రిందివిధమున వృద్ధిచేయబడినవి.

యావజ్జీవితపు భీమాలైనచో	యండోమెంటు భీమాలైనచో
సంవత్సరమునకు	సంవత్సరమునకు
రూ ౧౦౦౦ లకు రూ ౧౮	రూ ౧౦౦౦ లకు రూ ౧౫
హెడ్డాఫీసు	అలమ్ భారుచా
యంపైరాఫ్ యిండియాలైఫ్	అండుకంపెనీ
బిల్డింగు బొంబాయి	మానేజర్లు
Head Office	
EMPIRE OF INDIA LIFE	ALLAM BHARUCHA & Co
Building Bombay	Managers

Apply for prospectus to
ప్రాస్పెక్టసు మొదలగువివరములకు క్రింది చిరునామాకు వ్రాయుడు

వి. యన్. పురోహిత్
బ్రాంచి సెక్రటరీ
V. N PUROHIT
Branch Secretary
Residency Hyderabad Deccan

అన్నిరకముల యంత్రసామగ్రులు

బెల్టులు, చమురులు, మోకులు, యినుపసామాను, గొట్టముల బందులు, మొదలగునవియు మరియు పాతయంత్రములు

నూనె యంత్రము, జిన్నింగు యంత్రము, ముద్రణయంత్రము, మంచుగడ్డచేయు యంత్రము, యింజినులు, బాయిలర్లు, మొదలగునవి.

మాధరల జాబితాకు అడుగుడు.—

ఇండస్ట్రియల్ ఇంజనీరింగుకో,
పైధూని, ట్రాంజంక్షన్ బొంబై నం ౩
The Industrial Engineering co,
Pydhowni, Tram Junction Bombay No.

డోంగ్రేగారి బాలామృతము

ఉపయోగించుట వలన

బలహీనతను

పోగొట్టును

బిడ్డలకు బలమునిచ్చి

సౌఖ్యము కలిగించును

ఒక బుడ్డి వెల ౧ రూపాయి

పోస్టేజ్ ఖర్చులు ౫ అణాలు.


ఎల్ల చోటులందున దొరకును

D. D. DONGRE & Co,

GIRGAUM, BOMBAY

నకలు మందులను చూచి మోసపోకుడు

ఆసేతుహిమాచలపర్యంతము లువది సంవత్సరములవిఖ్యాతి గాంచినది



నొప్పుల కన్నింటికి వజ్రాయుధము వంటి

గోలకొండ హైద్రాబాదు ఏజంట్లు:—

గోవర్ధదాసు, గోపాలదాసు, వర్తకులు, ఇసామియాబజారు హైద్రాబాదు దక్కను.

REG No 1175 RegNo.M.2185

STAMP

Printed and published by G, Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.